సుందరసనీతి - మొదటి భాగం

1345
10,075

వేదాంతగ్రంథమాల

శ్రీరస్తు

సుందరసునీతి

మొదటి భాగము

ఇది

యినాంపుంపు సుందరరామయ్యగారిచే

రచియింపఁబడి

సేలంటి భావనారాయణరావుగారిచే

ప్రకటింపఁబడిన

మొదటి కూర్పు 1000

రాయవరము,

శ్రీ మేరీ ముద్రాలయమున

మస్కిడి సత్తిరెడ్డిగారిచే ముద్రింపఁబడిన

౧౯౧౧

వెల ౧—౦—౬.

శ్రీరస్తు

శుభమస్తు—అవిఘ్నమస్తు

శ్రీవేణుగోపాలమూర్తయే నమః

సుందర సునీతి



క. పరసతులం దల్లి కైవడిగను
పరధనముల మట్టిపెళ్ల పగిదిని భువిలో
బరజీవతతిని తనవలె
పరికించినవాఁడె [illegible] పుణ్యుఁడనఁగున్

తా. తల్లివలె [illegible] మట్టిబెడ్డవలె పరధనమును, తనవలె పరజీవకోటిని చూచువాఁడె [illegible] పుణ్యాత్ముఁడని యర్థము.

క. తనువులు సిరి సంపద లివి
యనిత్యములు మృత్యు వెప్పు [illegible] దలపై తా
నసయము నృత్యము సేయును
గనుక, నరుఁడు ధర్మ మెప్పుడు భావింపనగున్

తా. జీవము, ధనము, ఐశ్వర్యము లివి శాశ్వతములు కావు. మృత్యుదేవత నెత్తిపై నెప్పుడు నాట్యమాడుచున్నది. కావున నెల్లప్పుడు తప్పక ధర్మ మాచరింపవలెను.

క. తనధనము భూసురులకు [illegible]
తన కాయమ్మం బరులకు [illegible]

తన ప్రాణము స్వామి పనికి
వినియోగించినదె, జన్మ • వినుతింపనగున్ 3

తా. తాను సంపాదించిన ధనము బ్రాహ్మణ వినియోగము క్రిందను, తన యౌవనము తన భార్య యందును, తన ప్రాణము స్వామికార్యము క్రిందను నుపయోగించిన వాని జన్మమే కొనియాడదగినది.

క. శిరము ప్రధానము మెయికిని
ఇరవుగ గన్నులు ప్రధాన • మింద్రియములకున్
శరము ప్రధానము నదులకు
మరియు రసములకుఁ బ్రధాన • మగుచప భువిలోన్ ౪

తా. శరీరమున కంతటికిని ముఖ్యమైనది తల. ఇంద్రియములన్నిటికిని ముఖ్యము కన్నులు. రసములన్నిటికి ముఖ్యము చవి. నదులకన్నిటికిని ముఖ్యము నీరు.

క. పొత్తము వనితయు విత్తము
పొత్తుగ పరహస్తగతమె • యైన మఱల పో
బాత్రగ రాదిక వచ్చిన
చెత్తయి, భ్రష్టయి, తునియయి • చేరును విధిగా ౫

తా. పుస్తకము, స్త్రీ, ధనము ఇవి యితరులచేతఁ బడినరాదు రావు ఒకవేళ వచ్చినను పుస్తకము చినిగిపోయి వనిత చెడిపోఁబడి ధనము కొద్ది కొద్దిగా వచ్చును.

క. దానము ద్రవ్యము మంత్రము
మానము జీవితము వంగ • మవమానములున్
[illegible]గ హాకలహ మౌషధ

మీ నవ మొరులకుఁ దెలియ ♦ నీయరు ప్రాజ్ఞుల్ ౬

తా. ఈవి, విత్తము, మంత్రము, మానము, ఆయువు, కలయిక, అవమానము, ఇంటిలోనిపోరు, ఔషధము లీతొమ్మిది బుద్ధిమంతు లగువా రిత రులకుఁ దెలియనీయరు.

క. ఋణబంధముచే బశువులు
తనయులు, దారయు గృహములు ♦ తా రొక్కను భువి నా
ఋణ మపసరిల్లగ నవియె
చనుగా తమ దారిఁ గొని వి ♦ చార మదేలా? ౭

తా. ప్రతిమనుజునకును పూర్వజన్మసంచితమువలన ధనము పశువులు, పుత్రులు, పెండ్లాము ఇండ్లు సంభవించును. ఆపూర్వజన్మసంచితమగు ఋణము తీరగానే వాటియంత అవియే విడచిపోవును. అందులకై దుఃఖింపరాదు

క. అతిలోభుం డతిక్రోధుఁడు
క్షితిపై పరదూషణుండు ♦ క్రియాశూన్యుం డ
గతి నల్వురు శ్వపచులు పి
రటె నీచులు జాతి శ్వపచ ♦ యూప్యుల కంటె. ౮

తా. మిక్కిలి లోభి యగువాఁడు, దీర్ఘ కోపము గలవాఁడు, యితరులను దూషించువాఁడు, పని చేయక వానివలె కనుపించి చేయవలసిన సమయము వచ్చినప్పుడు మున్నట్టుండువాఁ డీనలువురు చండాలజాతి యందు బుట్టిన నీచులకంటె పరమనీచులుగా నెంచవలెను.

క. తనసంపాదన ముత్తమ
మనఘా! పితార్జితంబు ♦ మధ్యమ మగుగా

గన భ్రాతృ విత్త మధమం
బనయము స్త్రీవిత్త మెన్న • నధమాధమగున్ ॥

తా. తానుగడించిన సొమ్ముచే జీవించుట శ్రేష్ఠము. పిత్రార్జితసంబంధమైన ధనమువలన జీవించుట కొంచెపతనము. సోదరులు సంపాదించిన విత్తమువల్ల బ్రతుకుట నీచము. స్త్రీ సొమ్ము వలన పొట్ట పోసు కొను టంత నీచ మింకలేదు.

క. ఉత్తమమగు కాలజీవము
హత్తుగ వాణిజ్యము కృషు • లని మధ్యమమగు
మొత్తిగ దాస్యం బధమము
మిత్తియె మేలు గిలుబ్రాతి • మిడుకుకుట కంటెన్ ౧౦

తా. కాలవృత్తి వలన జీవించుట మిగుల మంచిది. వర్తకము వ్యవసాయముల వలన బ్రతుకుట మధ్యమము. సేవకావృత్తి వలన జీవించుట పూర్తిగా నీచము. అర్థమాశి బ్రతుకుట కంటె చచ్చుటయె మేలు.

క. తనబుద్ధి సుఖము నిచ్చును
వినయముగ గురుబుద్ధి యొసంగు • నెక్కువ సుఖమున్
వినుమో పరబుద్ధి చేటును
చనువుగ స్త్రీ బుద్ధి విన్న • చావున్ దెచ్చున్ ౧౧

తా. తనబుద్ధి సౌఖ్య మొసంగును. గురువుబుద్ధి యతెంత సౌఖ్యమును గూర్చును, పరులబుద్ధి హాని చేయును. స్త్రీబుద్ధి చావును గూర్చును

క. తిన్నగ వాకిట నున్న
'యన్నా! యతిథిని త్యజించి • యూపోశనమున్

గొన్నయడి సురాపానం
బన్నము గోమాంసతుల్య • మగుగాభువిలోన్ ౧౨

తా. భుజించెడి సమయమునకు వాకిటకేతెంచిన అతిథిని ఎడబెట్టి అపోశనము పుచ్చుకొన్న పానీయకల్లుతో సమానము. అన్నము ఆవుమాంసముతో తుల్యము.

క. తిలకించిన వ్యాకుల మగు
తలపడిన ధన క్షయంబు • దగిలిన పాపం
బలవడును గాన లంజెకు,
లలరుగ ప్రత్యక్షరాక్ష • సాంగిసలగుగా ౧౩

తా. చూచినయెడల చిత్తవైకల్యము, అంటినయెడల ధనక్షయము కలసినయెడల పాపము సంభవించును గాన వేశ్యలు ప్రత్యక్షరాక్షసులని యెఱుగవలెను.

క. ఏపనికైనను ముగ్గురు
బాపలు,క్షత్రియు లిరువురు • వైశ్యులయిదుగుర్
కాపులు నల్వురు పోయిన
నాపనికాదెన్నటికిని • నరయఁగనవనిన్ ౧౪

తా. ఏదైనా కార్యార్థము వెడలునప్పుడు ముగ్గురు బ్రాహ్మణులు ఇద్దరు రాజులు, ఐదుగురుకోమట్లు, నలుగురుకాపులు వెడలిన ఆపనికాదు.

క. ఏపనికై చనునప్పుడొక
బాపం డిద్దఱొడయం్రడు • వైశ్యులుముప్వుర్
కాపులు పలువు రెదురయిన
నాపనికాదెన్నటికిని • నరయఁగ నవనిన్ ౧౫

తా. పనిమీఁద వెడలినప్పు డొంటిబాపఁడు గాని, రాజబిడ్డఁడుగాని, కోమట్లు మువ్వురు గాని, కాపులు నల్వురుకాని, యెదురువచ్చిన అపశకునము లేదు

క. దినమున సూర్యుఁడు, శశి రా
త్రిని, ధర్మము త్రిభువనముల ♦ దీపింపఁగ జే
సిన గతి, గుణవంతుండగు
తనయుఁడు దీపింపఁజేయు ♦ తనకులము ధరన్ ౧౩

తా. పగటిని సూర్యుఁడు, రాత్రిని చంద్రుఁడు మూఁడులోకములను ధర్మము ప్రకాశింపఁజేసినట్లు గుణవంతుఁడైన కుమారుఁడు తనకులమును ప్రకాశింపఁజేయును.

క. హితమును గోరు నతఁడె పిం
డతులితముగ సాకినతఁడె ♦ అయ్య, విశ్వాసం
బితముగఁ జూపు నతఁడె చెలి
అతిసుఖమొనఁగూర్చునదియె ♦ యగు భార్య భువిన్ ౧౪

తా. మేలును గోరువాఁడె చుట్టము, బాగుగా పెంచినవాఁడె తండ్రి విశ్వాసముఁ జూపువాఁడె చెలికాఁడు, మిక్కిలి సౌఖ్యమును కూర్చునదియె భార్య

క. ధనము గడించుట దుఃఖం
బనయముఁ గాచు టొక దుఃఖ ♦ మది వ్యయమును నా
శనమగునని దుఃఖము కా
వున దుఃఖాస్పదమగు ధన ♦ ముంచఁగ నేలా? ౧౫

తా. ధనమును సంపాదించుటయొకటొక దుఃఖము, మఱల దానిని గాపాడు టొకదుఃఖము, దానిని ఖర్చుపడకుండా నశించకుండ నిల్పు టొకదుఃఖము. ఇట్టి దుఃఖములకు కారణభూతమైన ధనమెందులకు?

క. హరుఁడైనన్ హరియైన చ
తురాననుండు సురలైన ♦ దుడువం గలరే
శిరమున లలాటలిఖితము
నరమాత్రులచేతఁ దుడువ ♦ నగునే యెంచన్ ౧౯

తా. శివుఁడైనను, విష్ణువైనను, బ్రహ్మయైనను, దేవతలైనను నుదుట వ్రాసిన వ్రాత దుడువలేనప్పుడు మనుష్యమాత్రులచేతనేమి కాఁగలదు?

క. తెలివియొసంగును నాజ్యం
బలవడఁజేయుఁగద క్షీర ♦ మధికాయువునున్
కలిగించు వ్యాధిఁ గూరలు
పలలము పలలమును వృద్ధి ♦ పఱచును విధిగా ౨౦

తా. నేయివలన బుద్ధిబల మెక్కువగును, పాలవలన ఆయువు వృద్ధి నొందును, కూరలవలన వ్యాధులు కలుగును, మాంసము మాంసమును వృద్ధి పొందించును.

క. సంతోష ధైర్య సాహస
మెంతయు విక్రమము బుద్ధి ♦ నెంచ బలము తా
నెంతయితె కలిగి యుండునొ
అంతయు దైవబల మొందు ♦ నవని విధిగా ౨౧

తా. సంతోషము, ధైర్యము, సాహసము, విక్రమము, బుద్ధి, బలము ఈ యారుగుణము లెవని యందెంత యెక్కువగానుండునో వానికి దైవబలము కూడ నంత యెక్కువగా నుండును.

క. సంతుష్టిలేని ద్విజుఁడును
సంతుష్టి గలట్టి నృపుఁడు ♦ స్వాంతనమున

[illegible]డిమగల స్త్రీ [illegible]
[illegible] బిడియంబు లేని • యింతియు చెడుగా ౧౨

తా. [illegible] బ్రాహ్మణుండు, తృప్తిగల రాజు, సిగ్గుగలవేశ్య, సిగ్గు లేని [illegible] చెడిపోవుదురు.

క. వేదమ్ము [illegible]నకు మూలం
బాధారము భార్య భవన • మంత్[illegible]వ్యం
బాధార మగు ధాన్యమునకు
సాదరమగు ధనము ప్రాపు • జగమున కెన్నన్ ౧౩

తా. బ్రాహ్మణునకు వేదమే ముఖ్యము, గృహమునకు భార్యయే ప్రధానము, ధాన్య[illegible] సేద్యమే మూలము, జగత్తునకు ధనమే విధాయకము.

క. ఖరముల కాలిదుమారము
సరిసిజముఖి పదరజ, మజ • కరముల రజంబున్
పొరసిల నూర్చినధూళియు
శరీరమున కంటనేని • [illegible]పద పోవున్ ౧౪

తా. గాడిదలు, స్త్రీలు, మేకలు వీటికాలిధూళి చీపురుతో నూడ్చిన దుమ్ము శరీరమునకంటిన ఐశ్వర్యము తొలగిపోవును.

క. కఱువుండదు కృషీవలునకు
నరునకురాదు కలుషంబు • జపమాలమునన్
పొరయదు మౌనమున తగవు
బెరియదు జాగ్రతగనుండ • వెఱపెవ్వనికిన్ ౧౫

తా. సేద్యము చేయువానికి కఱువుండదు. జప మొనర్చువానికి పాప

[illegible]డు. మానగ్రహమునను జగడము లుండవు. జాగ్రత్తగుండువాని కెవిధమైన భయము కలుగదు.

క. పరభావమెఱిఁగి మసలుట
మఱుమాటలలోని గుట్టయును ♦ మాటకు సరిగా
ఉఱికిదిక్కి మించినకోపం
బెఱిఁగి చరించిన యతండె ♦ ప్రేమకుఁడు భువిన్ ౨౮

తా. ఇతరుల మనసెఱిఁగి మసలువాఁడును, మాటకు సరియైన మాటజవాబు చెప్పువాఁడును తనదార్ఢ్యమును మించని కోపము నెఱిఁగి సంచరించువాఁ [illegible] కలఁ[illegible] వాఁ[illegible].

క. విషమనఁబడి విషమా [illegible]
విషము [illegible] ♦ విషమే [illegible]
విష[illegible] జగ[illegible], [illegible]
[illegible] ♦ [illegible] ౨౯

తా. విషమను నది విషము కాదు. [illegible] విషము. [illegible] గాని [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

క. శత [illegible]
శతస[illegible] ♦ [illegible]
శతహాయు పతి రాజ[illegible]
శ[illegible]కము లెఱుఁగువాఁడు ♦ చనువఁ భువిలో ౩౦

తా. నూర్గురిలో కొకవాఁడే ధనికుఁడు. [illegible] వాఁడే [illegible], [illegible] [illegible] [illegible]

వాఁడే పండితుఁడు.

క. శకటముల కైదు మూరలు
ప్రకటితముగ తురగమునకు ♦ బదియగు మూరల్
అకట! కరికి వేమూరలు
మకరవు దుష్టునకు దూర ♦ మంపండవలెన్ ౨౯

తా. బండికి నైదు మూరల దూరమందును, గుఱ్ఱమునకు బదిమూరలను, ఏనుగునకు వేయిమూరలను, దుష్టునకు మిక్కిలి యెక్కుడుదూరమందు నుండవలెను.

క. నాలుకయే సిరి గూర్చును
నాలుకయే బంధు మిత్ర ♦ నయము మొనగూర్చున్
నాలుకయే వెతఁ గూర్చును
నాలుకయే చావుఁ గూర్చు ♦ నగుగా మహిలోన్ ౩౦

తా. నాలుక వలన సిరి యొనగూడును, నాలుక వల్లనే చుట్టములు స్నేహితులు కలుగుదురు. నాలుకయే దౌర్భాగ్యమును గూర్చును. నాలుక వల్లనే చావుకూడా సంభవించును.

క. అతిథులు గొలుతు మనిన్నా
స్తుతులు లక్ష్ములు ప్రసూన పడఁతుక ♦ భీరమగుచున్
సతతంబు కలిమి లేముల
గతిఁ దలఁపక యెపుడు ధనము ♦ గాంతురుగా ౩౧

తా. ధనమున్నచో, పిల్లలు, గోవులు, అల్లుళ్లు, స్త్రీలు వీరందరు దురు భాగ్యము లేనిచో కలిమికయే ధనము కొఱకు బాధింతురు.

క. కొఱగాని సతీసుతులను
కొఱగానిదె దేశ మూర ♦ కొఱగాని పురిన్
కొఱగాని బంధు మిత్రుల
పరిత్యజించి చని బ్రదుకవలెఁ ♦ బరగుట లెస్సా 3౨

తా. చెప్పినట్లు వినని భార్యాపుత్రులను, అనుకూలముగ నుండని దేశము, ఊరు, పట్టణమున్ను, దుర్గుణములుగల బంధువులను, మిత్రులను విడిచి పెట్టి దూరముగా నుండుటయే మంచిది.

క. ఆహారము ద్విగుణంబగు
నూహాసన జతుర్గుణమగు ♦ నెప్పుడు మహిలో
సాహసము షడ్గుణంబగు
మోహం బష్టగుణమగును ♦ పోలఁతికి నెన్నన్ 33

తా. స్త్రీకి పురుషునికంటె భోజనము రెండు రెట్లు, ఆలోచన నాలుగురెట్లు, తెగువ ఆరురెట్లు, కామము ఎనిమిది రెట్లుండును.

క. వైహాసా పోరిగి రిపులతో
బోరెడు పట్ల వ్యవహార ♦ భోజనములకున్
గ్గారయు గీతము నటనము
కూరిమి వాయిదముపట్ల ♦ కొనరాదు త్రపన్ 3౪

తా. శత్రువులతో పోరునప్పుడు వ్యవహార భోజనాదులయందు గీతము నటనము వాయిద్యము లాడునప్పుడు సిగ్గు పడరాదు.

క. కులమును, రూపము, ప్రాయము,
కలిమియు గలిగుండి విద్య ♦ కలిగుండనిచో -

జెలగునె? ఫలాసకసుమము
చెలువు కలిగి తావిలేక ♦ జెలఁగనికతిన్ 37

తా. మోదుగపూవు ఎట్టి రంగుగలిగి మిక్కిలి సుందర మైనదియై నను వాసనలేని కారణమున ప్రకాశించని గతిగా, మంచివంశము, అందము, యౌవనము, భాగ్యము కలిగి యున్నప్పటికి విద్యాగంధములేని మనుజుఁడు ప్రకాశింపఁడు.

క. కోకిలకు స్వరమె రూప, మ
నాకారికి విద్యరూప ♦ మతివకురూపం
బౌ కద పాతివ్రత్యం
బేకద రూపంబు శాంతి ♦ ఋషులకు మహిలోన్ 38

తా. కోకిలకు కంఠస్వరమును, కురూపికి విద్యయును, స్త్రీ పాతివ్రత్యము, మునీశ్వరులకు నోర్పు నిపి యందమును తెచ్చును.

క. బలవా ఖగములకు నభము
బలవా దుర్బలులకు నర ♦ పతులు ధరిత్రిన్
బలవా సిరాచుల కుదకము
బలవా కదనోదనంబు ♦ బాలురకెన్నన్ 39

తా. పక్షులకు ఆకాశము, దుర్బలులకు ప్రభువులు, చేపలకు నీరు, బాలురకు నేడ్పు బలము.

క. శిరమున విషముండఁగల
కరయుండగా దోఁకనుండు ♦ నగు తేలునకున్
హరులకుఁ గోఱల నుండును
విరిపిగ నొడలంతయుండు ♦ వెడఁగునకు విషమున్ 40

తా. ఈఁగలకు తలయందును, తేలునకు తోఁకయందును, పాములకు కోఱలయందును, దుర్మార్గునకు శరీరమంతటను విషముండును.

క. పొత్తము నందలి విద్యయు
బిత్తరిచేఁ జిక్కినట్టి విత్తము లివి పో
హత్తుగ సమయంబు నకున్
బొత్తుగ నుపయోగపడవు పుడమిం గాంచన్ ౩౯

తా. పుస్తకాపేక్షగల చదువు, అనుదాని చేతఁజిక్కిన ధనము లివి సమయమున నుపయోగమునకు రానేరవు.

క. తరునకు వయసు వసంతము
పురుషునకును యౌవనంబు పోల్పఁగ ధనమా
తరుణికి భాగ్యమె తరుణము
వర విద్వాంసునకు విద్య ప్రాయంబుగఁదా ౪౦

తా. చెట్లకు వసంతఋతువు, పురుషునకు ధనము, అనుదానికి భాగ్యము, పండితునకు విద్య యివి యౌవనంబొసంగును.

క. వనధిని గురిసిన జడి, యా
కొనినట్టి మనుష్యున కొసఁ గోగిరము భువిన్
ధనవంతున కిడు దానము
ధనహీనుని ప్రాయమును వృథాయగునుగఁదా ౪౧

తా. సముద్రములో గురిసిన వాన, ఆకలిలేని వానికి పెట్టెడు భోజనము, భాగ్యవంతున కొసఁగు దానము, భాగ్యములేని వాని యౌవనము లివి వ్యర్థములు.

క. చోరుని హింసించుటయును
ఘోర మనక దాసికిఁదలఁ • గొఱిగించుట, సం
గాడితో వాకొనకుంచుట
దారను శయ్యఁజేర్ప కుంట • దండనముగుగా ౪౨

తా. దొంగను హింసించుట, దాసీదానికి తల గొఱిగించుట, స్నేహితునితో మాటాడకుంచుట, భార్యను శయ్యకు రానీయ కుంచుట వారివారికి తగిన శిక్షలు.

క. కౌమారంబున తండ్రియు
ప్రేమను తారుణ్యమందు • ప్రియుఁడును, వృద్ధా
రామున ముదిమిని పుత్రుఁడు
భామను రక్షించు, లేదు • స్వైరము చెలికిన్ ౪౩

తా. చిన్నతనమందు తండ్రి, యౌవనంబున మగఁడు, ముసలితనంబున కుమారుఁడు, స్త్రీని కాపాడును గాని ఆమెకు స్వాతంత్ర్యము లేదు.

క. కనినయతండుపనయనం
బొనరించిన యతఁడు, విద్య • బోధించినవాఁ
డనువుగ వెఱ మాన్పినతఁ, డ
శనమిడు నతఁడగు నరునకు • జనకు లయిదుగురు ౪౪

తా. కనుగొన కన్నవాఁడు, ఉపనయనము చేసినవాఁడు, విద్య చెప్పినవాఁడు, భయమును మాన్పినవాఁడు, అన్నమిడువాఁడు నరునకైదుగురు తండ్రులు.

క. ధనహీనున కిడు దానము
మును పూజ యెఱుఁగని గుడికి • పూజకొలువులున్

విను దిక్కు లేని పీన్గు గ
హానమీ మూఁడశ్వమేధ ♦ యాగఫలమిడున్ ౪౫

తా. బీదవానికి దానము చేయుట, పూజలేని గుడికి పూజ చేయించుట, దిక్కులేని పీనుగను తగుల బెట్టించుట, ఈ మూటివలన నశ్వమేధ యజ్ఞ ఫలము సంభవించును.

క. ఈవియు ప్రియ వక్తృత్వము
భూవలయము నందు ధైర్య ♦ ముచితజ్ఞ యుక్
భావింప సహజ గుణములు
రావలెనని నేర్చుకొన్న ♦ రావుగ జగతిన్ ౪౬

తా. దానము చేయుట, ఎదుటివారి మనసాకర్షించునట్లుగ మధురముగా మాటాడుట, ధీరత్వముగా నుండుట, లాభనష్టముల కనిపెట్టి తెలివిని కలిగియుండుట యీ నాలుగు పుట్టుకతో రావలెను, గాని యొకరిని చూచి నేర్చుకొనవలెనన్న పట్టుబడవు.

క. పరగడుపున నమృత ఫలము
పరగుగ భోజనము పిదప ♦ బదరీ ఫలమున్
తగును కపిద్థము లింవలె
వరయుగ కదలీ ఫలంబ ♦ నారోగ్యమగున్ ౪౭

తా. పరగడుపున నవీకకాయయును, భోజనానంతరము రేగుపండును ఎల్లప్పుడు వెలగపండును తినవలెను. అనఁటి పండెల్లప్పుడును జబ్బు నిచ్చును.

క. పరపీడన పాపంబగు
పరోపకారంబు పుణ్యఫలమని మదిలో

పరుల వెత మనుజునకిదియె
తెలుపగ బోధించు శాస్త్ర ♦ తాత్పర్య మిలన్ ౪౮

తా. ఇతరులను దుఃఖింపఁ జేయుటయే పాపము. ఇతరులను సంతోషింపఁ జేయుటయే పుణ్యము అని మనుష్యునకు తెలియునట్లు నీసంగతులే శాస్త్రములు బోధించును.

క. సతి గయ్యాళిది యైనను
హితుఁడు కుటిలుఁడైన కోప ♦ భృత్యుం డైనన్
క్షితి నురగి యున్న గృహమయిన
అతి దుఃఖము సహనకు మదిఁ ♦ నాపస్యయగున్ ౪౯

తా. చెప్పినట్టు వినని భార్య, కుటిలస్వభావము గల స్నేహితుఁడు, కోపము గల నౌకరు, పాములుండు కూలిన యిల్లుగలవాని బ్రతుకు మిగుల విచారమే గాక, మరణాస్పదము గూడను.

క. వసించిన దేశంబున సిద్ధ్యము
సాధకమును, ప్రియము బంధు ♦ లగయు ధనాఢ్యుల్
పాడగొని యుండరో, నిలువ
రాదా దేశమున నెక్కు ♦ యాహా మైనను గాని ౫౦

తా. విద్య, గౌరవము, ప్రేమ, చుట్టములు, భాగ్యము యివి లేని దేశంబున మనుజుఁడు అచ్చట నొక్కదినమైనను నుండఁగాదు.

క. బాపడుఁడు తన గృహమున, నృ
పాలుఁడు తన పాలనమున ♦ ప్రభువు తనూరన్
జాలిగ పూజింపఁడు, గపియె
సోమాద్రి పిలాతుఁడుఁడు ♦ పూజింపఁబడున్ ౫౧

తా. మూర్ఖుఁడు తనయింటియందున, రాజు తన పరిపాలనములోన గొప్పవాఁడు తన యూరియందున పూజింపఁబడుదురు. విద్వాంసుఁడన్ని దేశములయందును పూజ నొందును.

క. సిద్ధుఁడగు కొమ్ముల యెద్దును
పెక్కియును లేనట్టి విధవ ♦ [illegible]
వెఱచక సెటిగిన శూద్రుని
కటి సింగారము నాశ్యాశింప ♦ గాసంబులుకదా ౧౨

తా. పొందిన కొమ్ములుగల యెద్దును, [illegible] విధవను, [illegible] చెఱచిన శూద్రుని [illegible].

క. లపనము పద్మాకారము
కృపాణము వగిడి [illegible] ♦ [illegible]
సిపురాత శ్రీచందనమై
మొపు తెలిపిన మాటలిచ్చ కప ♦ శూద్రుని గుణములౌల్ ౧౩

తా. తామర పద్మము వంటి ముఖము, [illegible] వంటి మనసు, చల్లని మంచి గంధమువంటి మాటలు, ఏపనికైనను [illegible] నటించుటయు ధూర్తుని యొక్క గుణములు.

క. తల్లియు లేనట్టి బిడ్డయు
వల్లభుఁడును లేని యువతి ♦ ప్రాయము, శాంతం
బుల్లము లేని తపమును
పుల్లను లేనట్టి తిండి ♦ భువిలో వృథయా ౧౪

తా. తల్లి లేనిబిడ్డ, భర్త లేని స్త్రీయొక్క యౌవనము, శాంతము

లేని తపస్సు, పులుసులేని భోజనము లివి వ్యర్థములు.

క. వన్నెకు ముఖ్యముపావడ
కన్నెకు ముఖ్యము గుణంబు ♦ గాలికి ముఖ్యం
బెన్నఁగ ప్రియమగు ♦ ద్విజునకుఁ
బన్నుగ ముఖ్యంబు విద్య ♦ వసుధాస్థలిలోన్. ౧౭

తా. అలంకారమునకు వసనము, ఆడుదానికి మంచిగుణము, భోజనమునకాదరణము, బ్రాహ్మణునకు చదువు ప్రధానములు.

క. గుణవతియగు నిల్లాలును
వినవిన బాల్గారు నిసుఁగు ♦ వేడుకమాటల్
అనయము రాజాదరణం
బనుమతినిడినట్టిభుక్తి ♦ యమృతోపమమౌ ౧౮

తా. గుణముగల భార్య, పిల్లవానియొక్క ముద్దుమాటలు, రాజుయొక్క సన్మానము, ఇష్టముతోఁబెట్టిన భోజనము లివి యమృతముతో సమానములు.

క. కాషాయ దండ ముండుట
భూషింపఁగఁబడుగదయతి ♦ మూర్ఖుండవలెన్
దోషజ్ఞుఁడవని నడవడి
మోసము కల్పివపలుకా ♦ [illegible] ౧౯

తా. విద్యావంతుఁడు కానిమ్ము కాకపోనిమ్ము, ప్రవర్తన మంచిది కానిమ్ము కాకపోనిమ్ము కాషాయదండ ముండుటచే యతీశ్వరుఁడు పూజార్హుఁడు.

క. తడయక సర్పమునకుఁ బా
లిడఁగా విషము క్రియ మారి ♦ యొసఁగెడు భంగిన్
చెడుగు కుపకార మొనరుపఁ
గడ కపకారంబె యగును ♦ క్రాలును గాకే ౫౮

తా. పామునకు పాలు పోయు విషము క్రింద మారెడు భంగి దుర్మార్గునకు మేలు చేసిన కీడుగా పరిణమించును.

క. ముప్పును, యాచించుటయును,
అప్పును, చౌర్యంబు, వ్యాధి ♦ వ్యభిచారంబున్
నిష్ప్రభదారిద్ర్యంబు కుడుచుట
తప్పా! ఫేలాన్న మష్ట ♦ కష్టము లివిగా ౫౯

తా. ముసలితనము, యాచన, అప్పు, దొంగతనము, జబ్బు, జారవృత్తి, దరిద్రము, ఎంగిలన్నము తినుట యివియే అష్టకష్టము లగును,

క. దాసీజనములు, భృత్యులు
వాసిగ చుట్టాలు సుతులు ♦ వాహన చయమున్
భాసిల్లు పదార్థ గణము
భూషిత ధనధాన్య మష్ట ♦ భోగము లివిగా ౬౦

తా. దాసీలు, భటులు, చుట్టములు, కుమార్లు, వాహనములు, అనేకమైన వస్తువులు, ధనము, ధాన్యము లివియె అష్టభోగము లగును.

క. మారుతము మక్షికంబును
వారాంగన మూషికంబు ♦ వసి యాచకుండు
జారయు మునసబు కరణము

సీకేసుగు కొవ్వుదు పెరల ♦ పీడింతురుగా ౬౧

తా. గాలి, ఈగ, కొళ్ళ, ఎలుక, బిచ్చగాడు, మునసబు, కరణము పీడకులుగాను ఇతరులకు బాధ కురు.

౪. భోగవతి భార్యయు బిడ్డలు

పరికించుటకు దైవముగా ♦ బంధుసఖులుకో

చాక్యిరి ...

... ధనికుని, గాన ♦ ... ఘనుడౌ ౬౨

తా. భాగ్యవంతుని అందరూ దేవతగా చూతురు. మిత్రులు, బంధువులు ... గా ... ఆరోగ్యవంతునిగా గౌరవింతురు. ... ...

౫. ... పాలు ...

కపిలగోవు ... పసరిని ♦ ...

... వేదము జదివిన

... శూద్ర ♦ జనుడు ... ౬౩

తా. కపిలగోవుల ఆవుపాలు త్రాగినను, బ్రాహ్మణస్త్రీతో భోగించినను, వేదము చదివినను శూద్రుడు చండాలత్వము నొందును.

౬. లోకవ్యవహారంబున

... దయ ♦ దాక్షిణ్యములు

లేకున్న నైదు గుణములు

చేకొన జగదక్కిలాని ♦ ... ౬౪

తా. ప్రపంచ సంబంధమైన జ్ఞానము, భయము, లజ్జ, ప్రేమ.

మెఱగమాటము లేక పడును లేనివాని చెలిమి చేయరాదు.

క. గురుతర ప్రసవావేదన
మెఱుఁగని గతి గొడ్డురాలు ♦ నెంచగ భువిలో
మెఱుఁగునె? విద్యా హీనుఁడు
సరసపు కవి పల్కులందు ♦ చాతుర్యములన్ ౬౫

తా. బిడ్డలు గనునప్పుడు పడెడి శ్రమ, గొడ్డురాలు తెలుఁగని గతిగా విద్యావంతుని పల్కులయందలి సరసమును, విద్యలేనివాఁడెఱుంగఁ జేరఁడు.

క. వినుత్యాగ గుణము శౌర్యము
గణుతింపఁగఁదగు కవిత్వ ♦ గాంధర్వంబుల్
జననముతో గలుగవలె
నమ్యాసగ నవి నేర్చుచేత ♦ నలవడవు కదా ౬౬

తా. ఈవి, శూరత్వము, కవిత్వము, గానము లివి పుట్టుకతోడనే రావలెను గాని కష్టపడి నేర్చుకొన్నను రావు.

క. క్షీరాబ్ధిని తఱచెడు తరి
శౌరి రమాసతిని, విషము ♦ శంభుండును గొం
టారయ భాగ్యానుసరణ
కారణమున వారివారి ♦ కబ్బును ఫలముల్ ౬౭

తా. పాలసముద్రమును త్రచ్చినప్పుడు, విష్ణువు లక్ష్మీదేవిని శివుఁడు విషమును పొందుట చూడఁగా వారివారి పుణ్యమునననుసరించి ఫలము సంభవించును.

క. దారాప్రియులకుఁగేలసాము

నారయ ఋషిశ్రాద్ధ ముదయ ♦ మేఘ స్తనితం
బాకా! మేషయుద్ధం
బారంభము నధికము క్రియ ♦ కల్పంబగుగా ౬౮

తా. ఆలుమగల మధ్య కయ్యము, యతీశ్వరుని పితృకర్మము, ఉదయమేఘాడంబరము, మేకపోతుల పోరాటము లివి ప్రారంభమున నెక్కుగాను క్రియకు స్వల్పముగా నుండును.

క. నాథుఁడు లేని వరూధిని
వేద మెఱుఁగని ద్విజున కిడు ♦ వితరణ, మంత్రా
పై దలి యందము, దక్షిణ
సాదరముగ నొసఁగనట్టి ♦ సవనము వ్యర్థమ్ ౬౯

తా. సేనాపతి లేని సైన్యము, వేదాధ్యయనము లేని బ్రాహ్మణున కిడు దానము, గొడ్డురాలి యందము, సంభావన లేని యజ్ఞము లివి వ్యర్థములు

క. రోసము యముని సమానం
బాసిన్నఁగ వైతరిణికి ♦ నరుగల మగు, సం
తోసము నందన వనమూ
భాసురమగు విద్య వేల్పు ♦ పసి, యగు వసుధన్ ౭౦

తా. కోపము యమునితోఁ దుల్యము, ఆశ వైతరణీ నదివంటిది, ఆనందము దేవేంద్రుని యుద్యాన వనమున కీడు, ప్రకాశమానమైన విద్య కామధేనువుతో సమానమగును.

క. సారము లేనిదె యగు నం
సారమయిన శ్వశుర గృహము ♦ సారము కలదా
కారణమున క్షీరాబ్ధిని

శౌరియు, హిమగిరిని శివుఁడు ♦ శయనించిరిగా ౭౧

తా. సంసారమునందు సారము లేనిది యని యెంతఁగినప్పటికి అత్తమామల గృహము సారము కలదని యెంచి పాలవారాశిని విష్ణువు, హిమ పర్వతమున శివుఁడును శయనించిరి.

క. ధనమును దారాపుత్రా
ద్యనుపమ జీవనము వయసు ♦ లస్థిరమగుగా
నొనరించిన ధర్మంబం
దొనఁగూడిన యశము రెండు ♦ నుండును స్థిరమై ౭౨

తా. ద్రవ్యము, ఆలుబిడ్డలు, బ్రతుకు, యౌవనము ఇవి అస్థిరములు. తాను చేసిన ధర్మకార్యము దానివలన గలుగు కీర్తి యీ రెండును స్థిరములు.

క. కలిమి తనంతట వచ్చును
నలకొబ్బరికాయలోని ♦ నీరము గతిగా
కలిమి తనంతట తొలఁగును
వలనగ కరి తిన్న వెలగ ♦ పండటు మహిలోన్ ౭౩

తా. కొబ్బరికాయ యందలి జలము రీతిగా భాగ్యము తనంతట తానే వచ్చును. ఏనుఁగు తిన్న వెలగ పండులోపలి గుంజు మాదిరిగా తనంతట తానే పోవును.

క. రోగంబులు గల యూరను
త్యాగంబును లేని యూర ♦ తగదు వసింపన్
సాగ దగ బోకఁడౌ తెల్పైన
నాగఁడగదు కొండతూనను ♦ నగరికాలంబున్ ౭౪

. రోగము గల యూరను, దానము లేని యూరను కాపురము చేయ రాదు. ఒంటరిగా దారిని నడువరాదు. కొండ చివరను నిల్వఁగూడదు.

క. ఒరుఁడు ధరించిన పాదుక
లరయ వసనము, లుపవీత ♦ మలరుల క్రోవుల్
ధరియించి లలంకృతు లివి
మఱి యొకఁడు ధరింపరాద ♦ మంగళమగుగా ౨౫

తా. ఒకఁడు తాల్చిన పాదుకలు, బట్టలు, జన్నిదములు, పూల హారములు, పాత్రలు, అలంకారములు వీనిని మఱి యొకఁడు ధరింపరాదు.

క. ఊరును వాకిలి యింటికి
దారిని విడనాడి మాఱు ♦ దారిని పోరా
దారయ రాత్రుల యందు మ
హీరుహముల మొదటను వసి ♦ యింపఁగరాదా ౨౬

తా. ఊరునకు, వాకిలికి, యింటికి మాఱు దారిని పోఁగూడదు. రాత్రుల యందు చెట్ల మొదట నిదురించఁగూడదు.

క. అహితులతో, వైరిచెలులతో, త
స్కరులతో, ధాత్రి నధర్మ ♦ సంచారులతో
బరవనితలతో స్నేహం
బరయఁగ జేయందగదది ♦ హానియె యగుగా ౨౭

తా. విరోధులతోను, విరోధుల స్నేహితులతోను, దొంగలతోను, అన్యాయ ప్రవర్తకులతోను, ఇతరస్త్రీలతోను చెలిమి చేయుటకీడు కలుగును.

క. కారణము లేని వైరము, మ

కారణముగా వగయు, గూర ♦ కానయినన్ జే
కూరని సేవ, నయములే
కూరక మాటాడుటెంతు ♦ నొప్పదు మాన్యుల్ ౭౮

తా. కారణములేని వివాదు, కారణములేని వగ, కూరయినా కాని దైన చేరకనిసేవ, లాభములేని సంభాషణ చేయుటకు బుద్ధిమంతు లొప్ప కొనరు.

క. గుణవతులగు వనితలను, ర
త్నములను, సరసపుమాటలను ♦ ధర్మమును, చదువున్
విను నానావిధశిల్పము
లను, గొనదగు నెచటనున్న ♦ బ్రతుకు దాసని ౭౯

తా. గుణవతులగు స్త్రీలను, రత్నములను, మంచిమాటలను ధర్మమును, విద్య, రకరకములైన పనులను ఎక్కడనున్నను గ్రహింపవలెను

క. పరతంత్రమైన పని విడి
సరిగ స్వాతంత్ర్యమయిన పని ♦ సల్పగవలయున్
పరతంత్రములు దుఃఖము
మరి స్వాతంత్ర్యములు సుఖము ♦ మహినేరికిగా ౮౦

తా. పరాధీనమైన పనిని విడిచిపెట్టి స్వాధీనమైనపనినే చేయవలయును. పరాపేక్షతో కూడిన పనులు కష్టములు. స్వాధీనమైన పనులు సుఖములు.

క. అప్పా! క్షేమమె యనిమొద
లెప్పుడు కుశలప్రశ్న గతించు ♦ రెండగు భువిలోఁ

జప్పగ నాయువు జీవికి
నిప్పగిదినినుండ క్షేమ ♦ మేలనగలుగున్ ౮౧

తా. "అప్పా కుశలమా?" యని యడిగెదరు. క్షణక్షణము జీవితములోనుండి ఆయువు తరుగుచున్నప్పుడిక యెక్కడి క్షేమము?

క. విద్యాన్నదానములలో
విద్యాదానంబు ఘనము ♦ విను మాయుష్కా
లుదయోత్థితమై యుండును
తథ్యముగ నన్నము పెట్టగ ♦ దానంబపుడే ౮౨

తా. విద్యాన్నదానములలో విద్యాదానమే గొప్పది. విద్య బ్రతికియున్నంతకాలము సంపాదనమూలముగ తృప్తినొసగును. అన్నదాన మప్పటి కప్పుడే తృప్తినిచ్చును.

క. పొందగ నుదయతుషారం
బందగ మధ్యాహ్నవేళ ఘ ♦ నాడంబరమున్
సందెకడ నిర్మలాకస
మందుగ నొసగంగలదో విడు ♦ మా దేశంబున్ ౮౩

తా. ఉదయమందున వానతుంపరలు గలిగి, మధ్యాహ్నము మేఘాడంబరమై సాయంత్రము నిర్మలమైన ఆకాశముగల దేశమును విడిచిపెట్టుము.

క. ఆహారము లేనటి వ్యక్తి
చేయిల నాచకుగొనది జీవన మిది నా
రాయణచరణధ్యానప
రాయణులకు తక్క గొలికె ♦ దన్యులకెపుడున్ ౮౪

తా. కష్టములేని చావు, చేయిసాచి యడుగకొనని బ్రతుకు లివి భగవంతుని పదారవిందములను స్మరియించువారికి తక్క యితరులకు దొరకదు.

క. కెమ్మోవి యమ్మృతమధురము
బ్రిమ్మిన ఘనకుచములందు • కాఠిన్యంబున్
నెమ్మిని కవితాపాకం
బిమ్మెయి ననుభవమున రస • మెఱుఁగఁగనగుఁగా ౮౧

తా. అధరసుధారసము యొక్క మాధుర్యము, స్తనముల కాఠిన్యము, కవిత్వమందలి పరిపాకము వీటియొక్క ఆనందరసము అనుభవముచే తెలియఁ గవలెను కాని మాటలతోఁ జెప్పుటకు వీలులేదు.

క. మనుజులహృదయము, కృపణుని
ధనంబు, దుర్జనులమనము • తెరువులచరితం
బెనయు పురుషుల యదృష్టము
కననేరఁడు వేల్పె? నరుల • గతియననేలా? ౮౨

తా. మనుష్యులయొక్క మనస్సు, లోభివానిధనము, ఖలులచిత్తవృత్తి, స్త్రీలనడత, పురుషులయొక్క భాగ్యము లివి దేవుఁడే కనిపెట్టలేడు నరమాత్రులకేమి తెలియును?

క. కష్టము, ముసలితనంబది
కష్టము నిర్ధనపుబ్రతుకు • గనఁగను మరిన్
కష్టము సుతశోకంబు
త్కృష్టపుకష్టము క్షుధార్తి • మొంచ నరులకున్ ౮౩

తా. ముసలితనము కష్టము. దానికంటె ధనములేని బ్రతుకు మరి

కష్టము. అంతకంటెను ప్రత్యేకము మిక్కిలి మక్కష్టము. వీటన్నిటికంటె ఆకలిబాధ మరియెక్కువది.

౭. సామాన్యముగ వైద్యుల పనివాజులు

క్రమముగ దగు యమునికంటె ♦ వైద్యుఁడధికంగా
యముఁడు గొని ప్రాణమొకటిని గ్ర
హించు ప్రాణము ధనము రెండు ♦ వైద్యుఁడుకొనుఁగా ౯

తా. యమునికంటె వైద్యుఁడు [illegible]. [illegible] యముఁడు ప్రాణమే గొనును. వైద్యుఁడు ధనప్రాణములు రెండింటిని తీయును.

తే. [illegible] వేయ [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ౮-

తా. [illegible]

తే. దారిమెడంబాటు, [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] ౯౦

తా. [illegible]

సేవ, దరిద్రదశలో జుట్టములు చూడవచ్చును. ఈరైదు నిప్పులేకనే శరీరమున దహించును.

తే. సింగములు మూడు పులులైదు ♦ శిసులుగనుచు
వాటపు వ్యావర్తజంతువు ♦ వసించుతు
మొదవు లోకలోకాంతరగతిగ ♦ కొదవలేను
వాటి సత్యవర్తనవెంపు ♦ వసించుతు
గాన "ధర్మమేజయము" మొప్ప ♦ కైంగాని ౯౧

తా. సింహములు మూడు, పులు లైదు, పిల్లలు కనినప్పటికి వాటి యన్యాయావర్తనవలన వానిసంతు నశించుచున్నది. ఆవు లోకాంతరములు దూడనే కనినప్పటికి వానికి న్యాయవర్తనముచే వానిసంతానము వృద్ధియగుచున్నది. ఇందువలన "సత్యమే జయము" అని నిరూపింపబడుచున్నది.

గీ. పంచవర్షాంతరము దాక ♦ ప్రభుని భాతి
దశవర్షము పర్యంతము ♦ దాసుని గతి
మీద షోడశాబ్దము దాడి ♦ మిత్రునివలె
సుతుల నిగతి తండ్రులు ♦ చూడవలయు ౯౨

తా. పుత్రులను ఐదేండ్ల వరకు రాజువలె, అటుపై పదియేండ్ల వరకు భృత్యునివలె, పదియారేండ్లు మొదలుకొని చెలికాని వలె తండ్రులు చూడవలెను.

క. ఉత్తముని కుండు న్యాగ్రహం ♦ బొకక్షణంబు
కనంగ మధ్యమునకు ఘటి ♦ కాద్వయంబు
అధమునకు నొక్క హోరాత్రి ♦ మందయుండు
పాపునకు మరణాంతము ♦ వఱకు నుండు ౯౩

తా. ఉత్తమునకు కోర్కె తీరునట్టు, మధ్యమునకు రెండు ఘడియలు, అధమునకు కోరేయి వరకు దుష్టునకు మరణాంతము వరకు కోపముండును.

క. మానముహరించు దాసీస ♦ మాగమంబు
ధనముపోఁగొట్టు వేశ్యార ♦ తంబు భువిని
ఆయువు నణంచు విధవావ్య ♦ వాయమరయ
జెఱచు గుణములన్నిఁటి పర ♦ స్త్రీలపొందు ౯౮

తా. దాసీసాంగత్యము వలన మానము, వేశ్యాసమాగమము వలన ధనము, విధవా సంపర్కము వలన ఆయువు, పరస్త్రీల పొందువలన గుణము లన్నియును చెడును.

తే. శిలపయిన బెట్టినట్టి గంద ♦ మలదుకొనుట
అంబున ప్రతి బింబస్వరూ ♦ పంబుగనుట
పిల్లిముట్టిన భోజ్యము ♦ విడక తినుట
ఇంద్రునకునైన సిరినడం ♦ చెట్టి పనులు. ౯౯

తా. రాతిపైన బెట్టిన గంధమును పూసుకొనుట, నీటిలో ప్రతిబింబమును చూచుకొనుట, పిల్లిముట్టిన ఆహారము తినుట ఈపనులవల్ల ఇంద్రుని వంటి వానికైన లక్ష్మి తొలఁగును.

తే. వసుధ శాస్త్రము విషమన ♦ భ్యాసునకును
చెలఁగు భోజనము విషంబ ♦ జీర్ణపరుని
కీలయగు గోష్ఠి విషము ద ♦ రిద్రునకును
నెంచ పడుచు చెలి విషము ♦ వృద్ధునకును ౧౦౦

తా. అనభ్యాసునకు శాస్త్రము, అజీర్ణునకు భోజనము, బీదకు వినోదకరమగు గోష్ఠి, ముసలవానికి పడుచుభార్య, విషతుల్యములు.

గీ. తనదు ప్రజ లొనర్చిన పాప ♦ మెపుడు నృపుఁడు
నృపుని పాపంబెపుడు పురో ♦ హితుఁడు పొందు
సతి పాపంబు పొరయుచుఁ ♦ భర్త కవని
శిష్యపాపంబు గురునకుఁ ♦ జేరు కాదె ౯౨

తా. ప్రజల పాపము రాజునకును, రాజు పాపము పురోహితునకును సతి పాపము పతికిని, శిష్యుని పాపము గురువునకు జెందును.

గీ. జగతి నభ్యాస వశమున ♦ జదువు వచ్చు
పొలుపుఁగర్మ ననుసరించి ♦ బుద్ధి వచ్చు
కనఁగ నుద్యోగమును బట్టి ♦ ధనము కలుఁగు
భాగ్య మనుసరించియె ఫల ♦ ప్రాప్తి యగును ౯౩

తా. అభ్యాసముచే విద్యవచ్చును, కర్మను బట్టి బుద్ధి వచ్చును, యత్నము ననుసరించి ధనము లభించును, అదృష్టమును బట్టి ఫలము కలుగును.

గీ. వినుము చితి కంటె చింతయె ♦ ఘనమగునుగ
చితి దహించు నొడల సులు త్య ♦ జించు పిదప
చింతయో దహించు మెయిని ♦ జీవముండ
గాన చింతను విడనగు ♦ మానవుఁడు ౯౪

తా. పాడకంటె చింతయే యెక్కువ, పాదప్రాణము పోయిన పిదప మెయిని దహించును, చింత జీవముండగనే శరీరమును తినుల బెట్టును, గావున చింత విడచి పెట్టవలెను.

గీ. దుష్కులవతియైన గాని స ♦ ద్గుణములున్న
సత్తమ చదువు గాని హీన ♦ జాతుఁడైన

నగ్ర ధన్మునుగాను చం ♦ డాలుఁడైన
కులము పని లేదు ముఖ్యము ♦ గుణమె కాని ౧౦౦

తా. చెడ్డ కులమందు జనించినను మంచిగుణములున్న స్త్రీని గొనుము. ... వాఁడైనను, మంచివిద్యయుండిన గ్రహించుము. ... వాఁడైన నుత్తమగుణము పొందును. గుణమే ప్రధానముగాని కులముతోఁ బనిలేదు.

గీ. బాలుచే నయిన గ్రహించు ♦ మేలుపలుకు
శత్రువుచే నయిన పొందు ♦ సద్భావ
మిల మలముచే నయిన కాంచు ♦ హేమమొప్పు
నను విషముచే నయిన న ♦ మృతమువిధిగ ౧౦౧

తా. పిల్లవాఁడని యెంచక మంచిమాటలను, విరోధియని తలఁపక సద్భావమును, ... యెంచక ... బంగారమును విషమని యోచింపక నందుండి అమృతము గ్రహింపవలెను.

ఉ. సత్యము తల్లి తీరున
 ...ము తండ్రి తెలుఁగు, ధర్మ మ
 ...ము ... పుట్టినటు
 లెంచ కృపావతి మిత్రుపోల్కి సం
 ...శాంతి భార్యగతి
 యుత్తమ...శాంతి కుమారు సొంపునన్
 నిత్యముఁ గాచు నెవ్వఁడెద
 నీగుణషట్కము లొంది యుండునో.

తా. సత్యము తల్లి వలెను, జ్ఞానము తండ్రితీరుగను, ధర్మము తోఁడఁ బుట్టినవానివలెను, దయ చెలికానిగతిగ, శాంతి భార్యవలె, ఓర్పు కుమారునివలె

నీయాతుమ యోగ్యతలు గల వారిని గాదను.

ఉ. మానము పోవునంతటి న మంబగునాపద వచ్చినేనితా
ప్రాణము నైన విడిచును
దండగు మానము, రెండు కోయుసన్
ప్రాణము దెప్పుడైన క్షణ
భంగురమౌ, భువినంత కాలమున్
మానము నిల్చుగా గనుక
మాన్యులు నైచరు మానహానికిన్

తా. మానము పోవునంతటియాపద వచ్చినేని ప్రాణమును విడిచి మానము గాపాడవలెను. ఏమన? ప్రాణమెప్పుడైనను పోవునదే. మానము భూమియున్నంతకాలముండును.

ఉ. కొంచెపు బ్రాహ్మణుం డెపుడు
కోరు పరాలయ మందు భోజనం
బెంచగ గోగణంబు మది
నెంచును మేయగ బచ్చగడ్డి యు
త్సాంచ పతివ్రతామణి వి
దేశగతుండగు భర్త రాక, శూ
ర్పాంచ నృపాల వర్యుడు మ
హాన్ రణమందున దాకశత్రులన్

తా. సామాన్యబ్రాహ్మణుడు పరులయింట భోజనమును, గోవులు పచ్చగడ్డిని, పతివ్రతాయువతి పరదేశమందున్న పతిని రాకను, రాజశ్రేష్ఠుడు

శత్రువులతోఁ బోరుటను గోరుచుండును.

చ. అరయ ధనాతురుండు దగి
కాప్తుల బంధులఁ జేర నీడుఁడా
తలఁచఁడి కాతురుండు త్రప
తప్పు భయంబును నెన్న డెప్డు, వి
స్తర చదు వాతురుండెపుడు
సౌఖ్యము నిద్ర నెఱుంగ లేఁడు, ని
బ్బరపు క్షుధాతురుండు రుచి
పక్వ మపక్వముఁ గాంచ లేఁడుగా ౧౦౫

తా. ద్రవ్యకాంక్షకునకు చెలికాండ్రు, బంధువులు లేరు. కామ వ్యసనునకు సిగ్గు, తప్పు, భీతి లేదు. విద్యాసక్తునకు సౌఖ్యము, నిద్దుర లేదు. ఆకలితో నున్నవానికి రుచి, అరుచి, ఉడికినది, లేనిది తెలియదు.

ఉ. దాత దరిద్రుఁ డౌటయు మి
లంపటుఁ డెంచ ధనాఢ్యుఁ డౌట కల్గు, నీ
పాతకుఁ డెచ్చు జీవగుట
భవ్యుఁ డణీయపు జీవియౌట, దు
ర్జాతుఁడు భూపతౌటయు సు
జాతుఁడు సేవకుఁ డౌట కల్గు, నీ
రీతిని, దొప్పు నీగుణము
లిత్త్రిగ నీకలియందుఁ బొందుగాన్ ౧౦౬

తా. దాత దరిద్రుఁడుగాను, లోభి ధనికుఁడుగాను, పాపి చిరాయువుగాను, సుకృతి అల్పాయువుగాను, కులహీనుఁడు రాజుగాను, కులీ

ముందు సేవకులుగా నగుదురు. కలికాలమహిమచే నీయాయువు నీరీతిగాఁ బరిగణింపుము.

ఉ. ప్రొద్దుట యెండ, శీతపవనా
లయ్యెడ సోఁకుట, పెన్దావిత్తో
గొద్దిరి! పొందు సేయుటయు సొప్పనికుండ్రను గ్రోలుటల్
తద్దయు రాత్రులందు దధి
ద్రావుట సియ్యవి పూటపూటకున్
బుద్ధినడంచు నాయువును
గ్రుంగఁగఁజేయు క్రమక్రమంబుగాన్

తా. ఉదయముందలిఎండ, శీతపవనాలఁగుట, గట్టిగ దానితో గలయుట, ముఱికి గుంటలోనీరు, రాత్రులందు పెరుగు త్రాగుట ఇవి బుద్ధి ఆయువును క్షీణింపఁజేయును.

ఉ. సంజె వెలుంగు, హోమపొగ
జయ్యన సోఁకుట, బాలికాసతిన్
గాంచుట, నిర్మలోదకము
పొల్పుగ ద్రావుట, రాత్రులందు నిం
పొందుగ పాలుఁగ్రోలుటయు
పోల్పగ నియ్యవి పూటపూటకున్
మందమడంచి నాయువును
మంచిపసందుగ వృద్ధిఁజేయుగా ౧౦౭

తా. సాయంకాలపుయెండ, హోమపుపొగ సోఁకుట, బాలతో

[illegible] గన్నాయి చేయుట, సంచరించు, శాత్రులందు పానర్రావుట ఇది మంచి [illegible] సౌభాగ్య బుద్ధి వృద్ధిచేయును.

చ. [illegible] వంతులై యలరు
కూరిమి సూనుడొకండె చాలు, ము
[illegible] పాత్రులైనను
కొడుకులు నూర్గురున్న నేమి? నా
[illegible] చంద్రిక
పంచు చంద్రుడొకండె చాలదే
[illegible] మినుకు మినుకు మను
తారలు నుండుట కంటె వేయ వేల్

తా. [illegible] గల్గిన [illegible] కొడుకులు [illegible] వంది [illegible] వెన్నెల [illegible] చంద్రుడొకండె [illegible] సంతోషము [illegible]

[illegible] సితాబ్జ [illegible]
[illegible] వ[illegible]
[illegible] భాసురమై
[illegible] వాసిగ్రామై యుపుకు
ధర్మకు ముందె భూషణమై
[illegible]
మానిని కుమారునకు గలిగియున్నదా ౧౨

సుందరనీతి

తా. జగడమాడు స్వభావముగలది, ఇంటియందు దొంగతనము కలది, ఇతరుల ననుకూలముగా తిరుగునది, ఇతరులతోఁ బరియాచకమాడునది, ఇతరులయింటనే వసించునది, పెనిమిటికంటె ముందుగా భుజించునది యగు భార్య పదిమంది కుమారుల తల్లైనను విడిచిపెట్టవలెను

ఉ. కార్యములందు దాసిగతి
గాంచఁగ మోహన రంభ మంత్రి సౌం
దర్యమునందు లక్ష్మి క్షమ
శాంతికి ధాత్రి తెలుంగు, భోజ్యసా
కర్యముఁ జూప మాతృపద
కంపన వేశ్యవిధంబు నిట్లు, ష
ట్కార్యము లాచరించునదె
కాంతునెడన్ గుల ధర్మపత్ని యౌ

తా. పనులయందు దాసివలె, ఆలోచనయందు మంత్రివలె, అంగములయందు లక్ష్మివలె, ఓర్పునందు భూమివలె, భోజనమిడునప్పుడు తల్లివలె, పడకలో వేశ్యవలె నీ యారుగుణములచే భర్తను సంతసింపఁజేయునదియే ధర్మపత్ని.

ఉ. ఎందున బూర్వజన్మమున
నెవ్వని కింతి జెకున్న కారణం
బందు దరిద్రుఁడై యలరు
నట్టి దరిద్రత చేత పాపముం
పొందుగఁ జేయు నట్టి తన
బొంకున దుర్గతి బొంది వెంచియున్

బొందు దరిద్రజన్మమును

భూమిని యీగతి బుట్టగిట్టగన్ ౧౧

తా. క్రిందటిజన్మలో నొకరికింత పెట్టనికారణమున దరిద్రుడై జనించును. అట్టిదారిద్ర్యముచేత పాపమువచ్చును. అందువలన నరకమును పొందును. మరల జన్మించునప్పుడు దరిద్రుడై మనుష్యుడిలనే పుట్టుచు చచ్చుచుండును.

చ. ధనముగడించి తా దినక

ధర్మముసేయక దాచినట్టి యా

ధనము గృహంబునే నిలుచు

దాజనినప్పుడు వెంటరాదుగా

జన సుత బంధు మిత్రులు శ్మ

శానముదాకనె వత్తు రావయిన్

దనదగు పుణ్యపాపములు

తక్క మరెవ్వియు వెంటనంటవో

తా. గణించిన ధనమును తాను తినక ధర్మము సేయక దాచినట్టయితే తాను పోయినప్పుడా ధనము గృహమందే యుండును గాని వెంటరాదు. జనులు, సుతులు, బంధువులు, మిత్రులు మాత్రము శ్మశానము వరకు మాత్రమే వత్తురు. ఆపైన తాను చేసిన పుణ్యపాపములు మాత్రము తోడవచ్చును. గాన ధర్మము చేయుట మంచిది.

ఉ. అప్పుమునర్చి పోయినటి

అప్ప, బజారుపుప్పు త్రికర్గి పో

తప్పిచరించునట్టి యము

తథ్యము పుత్రున కెన్న శత్రుతా
ఒప్పెడు రూపమై యలరె
డుగ్మోళి భర్తకు శత్రురాలయా
నొప్పగ విద్యరాని సుతుఁ
డౌపగ తండ్రికి శత్రువౌ భువిన్ ౧౧౮

తా. అప్పును నొప్పచెప్పిన తండ్రి, వ్యభిచారపుతల్లి తనకు మారునకు శత్రువులు. సుందరి యగు భార్య భర్తకు శత్రురాలు. విద్యరాని తనయుఁడు తండ్రికి శత్రువగును.

ఉ. కారముచేత నాశనము
కన్గుఁ జే తభివృద్ధి నొందు పా
ల్పాలెడు శ్లేష్మమట్లు భువి
నారయ దుర్జను డెప్పుడెంచు హాం
కారముచే భయంపడుట
కమ్మని మాటలచేత కోపము
ప్పాగటఁ బెట్టి శ్లేష్మసముఁ
డౌనని నాతని నెన్న నేనుగా ౧౧౯

తా. కారముచేత నశించి కమ్మనచే వృద్ధినొందు శ్లేష్మమట్లు, దుర్జనుఁడు కోపమువల్ల భీతిచెందు, మంచిమాటలచే కోపమొందును గాన వాతని శ్లేష్మముతోఁ బోల్చనగును.

ఉ. ఆకయు వేసవిద్దెటిగి
నందుకుఁ గావలె నాహితార్థి, యూ
చారపదుపు గావలెను

శాస్త్రవిచారణ కాంచినందుకున్
చారిత్రసంతు గాంచవలె
జాయనుగూడి సుఖించినందుకున్
తోడిపుత్రభోగదానముల
దగాగొనగా ధనముండినందుకున్

తా. వేదము చదివినందులకు ఫలము అగ్నిహోత్రము చేయుట, శాస్త్రము చదివినందులకు ఫలము సదాచారపరుడగుట, దారతో గూడినందులకు ఫలము సంతానమును కనుట, ధనముండినందులకు ఫలము భోగములను దానధర్మములను చేయుట.

చ. మలినపు వస్త్రధారుని
మహాకఠినోక్తుల
బలికెడువాని, రేబవల్
ప్రాయక నిద్రపోవువానిన్
చెలువుగ దంతధావనము
చేయనివానిని తిండిపోతునన్
వలచదు లక్ష్మి వాడిటుల
విష్ణువులో హరికృష్ణుడైనగా ౧౧౭

తా. మురికిగుడ్డలు గట్టువానిని, సహించరాని మాటలాడువానిని, రేయింబవలు నిద్రపోవువానిని, మొగము శుభ్రముగా కడుగనివానిని, ఎప్పుడు తిండియందే ధ్యాసను గలవానిని లక్ష్మి వరించదు. వాడీశ్వర సమానుడయినను సరే.

బగ! పదివేలపగార్లు తిరి
　　　　గాడంగ గాశికివచ్చు నగ్ర [illegible]
బగ! శతిమూర్లు సేతుజం
　　　　మందు మునుం గగాదేవు పతి [illegible]
బరయుగి చక్కపూటు ఫం
　　　　మ్మాబ్బను దప్లికిం [illegible] ౮౮

తా. [illegible] భూ[illegible] చేయుటవేళ, [illegible] [illegible] దే [illegible], నూరుగి [illegible] [illegible] ను గలుగు [illegible] మొక్కపార [illegible] [illegible]చిన [illegible].

[illegible] జలా[illegible] దానమును
　　　　[illegible] దాన [illegible],
[illegible]గు ద్వాదశీవ్రి ము
　　　　పంబు [illegible],
యతి[illegible] మం[illegible]
　　　　[illegible] మం[illegible] మి[illegible],
[illegible] దేవత[illegible]
　　　　యుంచిన [illegible] లేవగా [illegible]

తా. [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible]

[illegible] యు[illegible]
　　　　[illegible] [illegible]

కూళుని చెంత సేవయును
కూరిమి విద్దెనె యుంగకుంట, వ
య్యాళి ఖరంబుపై సలుపు
టారయ యూరకనవ్వుటల్ ధరన్
గోలము, లాఘవం బెసఁగు
పూరుషుకీ పనులారు నారయన్ ౧౦

తా. పిల్లలతో స్నేహము, అడుమవాండ్రతోఁ గలహము, దుష్టుని చెంత కొలువు, విద్యయొసంగకుండుట, గాడిదపై సవారిచేయుట, హేతువు లేకనవ్వుట యీ ఆరును పురుషునకు అవమానకరమగు సంగతులు.

ఉ. జనని జగుప్స సేయుఁగద
జాయ సుఖంబుగఁ గాఁగలించదా
జనకుఁడు సంతసింపఁడు ని
జాత్మజులున్ దరి రారు, సేవకుల్
కినుక వహింత్రు, సోదరు లొ
కించుకయైన వచింపరో, సఖుల్
కనరు గదెందు నిర్ధనుఁ
గాన ధనంబు గడింపగా నగున్ ౧౧

తా. తల్లినిందించును. భార్య చెప్పినట్లు వినదు. తండ్రికి ఆనందము లేదు. కుమాళ్లు దగ్గఱకురారు. సేవకులు కోపింతురు. అన్నదమ్ములు మాటాడరు. స్నేహితులు మాడనైనా మాడరు ధనములేనివానిని. కావున ధనము సంపాదనమునకు యత్నించవలెను.

ఉ. ఆసను గొల్వనౌను శిశువైనను కేశవుడైన నొక్కనిన్

వాస మొనర్పఁగా వలయు బట్టణమందొ వనంబునందొ, సం
తోసపుచెల్మి గూర్చు యతితోడనొ భూపతితోడనో, సదా
భాసుగ సౌఖ్యమొందు దరియందునొ సుందరియందునో భువిన్

తా. శివుడైనను కేశవుడైన నొక్కదేవుని కొల్వవలెను. వనమందో పట్టణమందో వాసముచేయవలెను. రాజుతోడనో యతితోడనో చెలిమి చేయవలెను. కొండ గుహయందునో అతివతోనో సౌఖ్యమొందవలెను.

చ. పిలువని పేరటంబునకు
వెళ్లుట శ్రేయముకాదు, శూన్యమౌ
నిలయమునందు నొక్కరుఁడు
నిద్దుర పోవుట మేలుకాదు, పై
తెలియక నిద్ర పోవతిని
తేర్చుట నిద్దురనుండి మంచి కా
దొలసి రజస్వలైన చెలి
తోడ వచించుట లెస్సగాదుగా ౧౨౩

తా. పిలువని పేరంటమునకు వెళ్లకూడదు. పాడుగృహమందొంటిగా బరుండరాదు. నిద్రమత్తుమీద నున్నవానిని లేపరాదు. రజస్వలైయున్న స్త్రీతో మాటాడరాదు.

చ. పలుకుట లెస్స సత్యమును
బాళిగ నెల్లరు మోద మొందఁగాఁ
బలుకఁగరాదు నప్రియము
బల్కులు సత్యమె యైనను గాక, పే

పలుకఁగ రాదుగా నెప్పుడు
బద్ధము హర్ష మొదవాను గాక, మేల్
పలుకఁగ నౌను సందరకు
భద్రము భద్రమటంచు నెప్పుడున్ ౨౧౩

తా. సత్యమును నిష్టముగా పల్కుట మంచిది. సత్యమైనను యిష్టము లేనప్పుడు పల్కరాదు. ఆమోదమైనప్పటికి అబద్ధమాడరాదు. ఎప్పటికిని శుభము శుభమని పల్కుట మంచిది.

చ. ధనికునికంటె బంధుగుఁడు
తప్పక శ్రేష్ఠుఁడ, వానికంటె స
ద్గుణుఁ డవయోధికుం డతని
కంటెను సత్తముఁడు స్తమక్రియా
గుణుఁ డతగాని కంటె యధి
కుండగు విద్య నేర్చినట్టివాఁ
డనఘ ధనంబు, బంధుపుఁ డ
వయః క్రియలందున విద్య శ్రేష్ఠ మౌ

తా. ధనికునికంటె బంధుగుఁడు శ్రేష్ఠుఁడు. బంధువుకంటె వయసు మించినవాఁడు శ్రేష్ఠుఁడు. వానికంటె సత్కర్మములు చేయువాఁడు గొప్పవాఁడు. అతనికంటె విద్య నేర్చినవాఁడు గొప్పవాఁడు. అట్లగా ధనము, బంధుత్వము, వయస్సు, సత్క్రియ, విద్య యనువానిలో విద్యయే మేలైనప్పటికి వీటిలో విద్య ముఖ్యమైనది

శ్రీ వేణుగోపాలార్పణమస్తు



10829